

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 29 జూలై 2026


## చిరంజీవిగారు "ఆబ్లెక్షన్ మై లార్డ్" ను

### అభినందించడం చాలా హ్యాపీగా ఉంది- శ్రీకాంత్



వినూత్నమైన కంటెంట్‌తో అన్నీ వర్గాల ప్రేక్షకులను మెప్పిస్తూ అందరి హృదయాల్లో తనదైన స్థానాన్ని దక్కించుకున్న మోస్ట్ పాపులర్ ఒటీటీ ఫ్లాట్‌ఫామ్ జీ5 నుంచి మరో ఒరిజినల్ ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే 'అబ్జెక్షన్ మై లార్డ్'. శ్రీకాంత్, అనన్య శర్మ, ముఖేష్ రుషి, స్నేహాల్, సమీర్ ప్రధాన పాత్రధారులుగా నటించారు. 'నోటరీ పరశు రాం' ట్యాగ్ లైన్. సంతోష్ అయ్యప్పన్ దర్శకత్వంలో డ్రీమ్ హౌస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజ్‌కుమార్ ఆకెళ్ల ఈ సిరీస్‌ను రూపొందించారు. 7 ఎపిసోడ్స్‌తో ఎమోషనల్ కోర్ట్ రూమ్ డ్రామాగా రూపొందిన ఈ ఒరిజినల్ జూలై 31 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది.

## 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47'

### #AK47లో 'స్వర్ణ'గా శ్రీనిధి శెట్టి పరిచయం




విక్టరీ వెంకటేష్ పోషించిన చిట్టిబాబు పాత్ర పరిచయానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించిన నేపథ్యంలో, 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' (AK47) చిత్ర బృందం ఈ ఆదర్శ కుటుంబంలోని మరో కీలక సభ్యురాలిని పరిచయం చేసింది.

ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి 'స్వర్ణ' పాత్రలో నటిస్తున్నారు. చిట్టిబాబుకు భార్యగా, చిరునవ్వే చిరునామాగా ఉండే ఓ ఆప్యాయమైన మధ్యతరగతి ఇల్లాలిగా ఆమె పాత్ర ప్రేక్షకుల హృదయాలను హత్తుకోనుంది. చిట్టిబాబు–స్వర్ణల మధ్య ఉండే అనుబంధం, చిలిపి సంభాషణలు, అనురాగం, కుటుంబ విలువలు సినిమాకు మరింత ఆత్మను, ఆహ్లాదాన్ని అందించనున్నాయి.

## విశాల్ 'మకుటం' నుంచి

### 'కలతేలా' అంటూ సాగే సాంగ్ రిలీజ్



సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద 99వ ప్రాజెక్ట్‌గా విశాల్ హీరోగా, దర్శకుడిగా చేస్తున్న చిత్రం 'మకుటం'. స్వర్గీయ ఆర్ బీ చౌదరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో అంజలి, దుషార విజయన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీ నుంచి వచ్చిన టీజర్, ఫస్ట్ సింగిల్ 'ది రైజ్ అఫ్ లింగా', ఫోక్ సాంగ్ 'నచ్చాకే వచ్చేరా' అనే పాటలు అన్నీ కూడా అందరిలోనూ అంచనాలు పెంచేశాయి. ఇక తాజాగా మరో పాటను చిత్రయూనిట్ రిలీజ్ చేసింది.

'కలతేలా' అంటూ సాగే సాంగ్‌ను తాజాగా రిలీజ్ చేశారు. ఇదొక ఫ్యామిలీ, మోటివేషనల్ సాంగ్‌లా కనిపిస్తోంది. ఇందులో విశాల్, దుషారలతో పాటుగా పిల్లలు కూడా కనిపిస్తున్నారు. ఈ పాటను రాజశ్రీ సుధాకర్ రచించారు.

## 'అగధ' కోసం

### ఎన్నో రాష్ట్రాలు తిరిగాను

'ది ఆరిజిన్ ఆఫ్ అగధ' పేరుతో మేకింగ్ వీడియో విడుదల

ప్రేక్షకులు ఇది వరకు ఎప్పుడూ చూడని ఎపిసోడ్స్ తో 'అగధ' డిజైన్ చేశాను- ప్రముఖ దర్శకుడు ఎంఎస్ రాజు

'అగధ' ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి- ప్రముఖ దర్శకుడు ఎంఎస్ రాజు

శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద అజయ్ కేఆర్ సమర్పణలో కాశి విశాలాక్షి బలుసు నిర్మాణంలో ఎంఎస్ రాజు తెరకెక్కించిన చిత్రం 'అగధ'. ఈ మూవీలో కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్‌కుమార్, భాను చందర్, సిజ్జు, వనిత విజయ్‌కుమార్, రోషన్ బషీర్, శ్రేయా రాణి రెడ్డి, వివా రాఘవ, రాబర్ట్ మాస్టర్, ఆర్నా ములేర్, కనకవ్వ ముఖ్య పాత్రలను పోషించారు. ఈ సినిమాను ఆగస్ట్ 14న భారీ ఎత్తున విడుదల చేబోతున్నారు. ఈ మూవీకి సంబంధించిన టీజర్ ఆల్రెడీ యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. తాజాగా 'ది ఆరిజిన్ ఆఫ్ అగధ' అంటూ చిత్రం గురించి ఎన్నో విశేషాల్ని పంచుకున్నారు.



## 'ఇరుముడి' చిత్రం

### ఆగస్టు 21న థియేటర్లలో రిలీజ్



మాస్ మహారాజా రవితేజ ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి'పై భారీ అంచనాలు ఉన్నాయి. శివ నిర్వాణ దర్శకత్వంలో, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రం 'ఫస్ట్ గ్లింప్స్', చార్ట్‌బస్టర్ అయ్యప్ప భక్తి పాట 'ఇరుముడి కట్టు'తో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం, ఇప్పుడు మరో కీలక అప్‌డేట్‌తో ముందుకొచ్చింది.

విడుదల తేదీకి సంబంధించి నెలకొన్న ఊహాగానాలకు తెరదించుతూ, అనుకున్న సమయానికే అంటే ఆగస్టు 21న 'ఇరుముడి' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



## 'ఇమ్మోర్టల్' నుంచి 'షీ ఈజ్ మై' సాంగ్ రిలీజ్

మల్టీ ట్యాలంటెడ్ జి.వి. ప్రకాష్ కుమార్, కయదు లోహార్ జంటగా నటిస్తున్న డార్క్ ఫాంటసీ సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'ఇమ్మోర్టల్' మరియప్పన్ చిన్న దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అరుణ్‌కుమార్ ధనశేఖరన్ నిర్మిస్తున్నారు ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్ కి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా 'ఇమ్మోర్టల్' నుంచి రొమాంటిక్ మెలోడీ 'షీ ఈజ్ మై' లిరికల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాటకు సామ్ సీఎస్ అందించిన సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 29 జూలై 2026







Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 29 జూలై 2026


# పోరాడే రెబల్.. పీపుల్స్ డాక్టర్, నటుడు మాదాల రవికి

# పుట్టినరోజు శుభాకాంక్షలు

మాదాల రంగారావు తీసిన 'ఎర్రమల్లెలు' చిత్రంతో బాల నటుడిగా పరిచయమయ్యారు మాదాల రవి. ఆ చిత్రంలోని "నాంపల్లి స్టేషన్ కాడి' అనే పాట ఇప్పటికీ చార్ట్ బస్టర్‌గానే నిలుస్తోంది. ఆయన రష్యాలో ఇంటర్నల్ మెడిసిన్‌లో ఎండీ, గ్యాస్ట్రోఎంటరాలజీలో డీఎం పూర్తి చేశారు. అలాగే ఒక ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీకి మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. ఆయన రష్యాలో భారతీయ సంస్థలకు, సాంస్కృతిక వ్యవహారాల విభాగానికి సాంస్కృతిక కార్యదర్శిగా కూడా సేవలందించారు.


భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత, ఆయన తన సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించి 'నేను సైతం', 'మా ఇలవేల్పు', 'బ్రోకర్ 2', 'పంచముఖి', 'వీరగాధ', 'ఆజ్ కా ఇంక్విలాబ్', 'నాగ్ లక్ష్మి' వంటి అనేక చిత్రాలలో కథానాయకుడిగా నటించి, నిర్మించారు. ఆయన నటుడిగా, చిత్రనిర్మాతగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.

ఇంటర్నల్ మెడిసిన్‌లో ఎం.డి, గ్యాస్ట్రోఎంటరాలజీలో డి.ఎం వంటి ప్రత్యేక వైద్య అర్హతలు కలిగిన డాక్టర్ మాదాల రవి గారి నిజమైన వైద్య సేవ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. వైద్యాన్ని వ్యాపారంగా చూడని ఆయన తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా విస్తృత వైద్య శిబిరాలను నిర్వహించి పేదలకు సేవ చేశారు.

ఆయన అందించే సేవల్లో ప్రధానంగా శ్రామిక కుటుంబాలు, రోజువారీ కూలీలు, ప్రత్యేక జీర్ణాశయ సంబంధిత వ్యాది గ్రస్తులు, నిరుపేద వర్గాలకు ప్రాధాన్యత ఇస్తారు. నిస్వార్థంగా వైద్య సేవల అందించడం ద్వారా ఆయన పీపుల్స్ డాక్టర్‌గా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు.



ప్రజా నాట్య మండలి, సీపీఐ, సీపీఐ(ఎం) వంటి వామపక్ష పార్టీల నాయకుడిగా, ఆయన అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి, వాటిలో పాల్గొన్నారు. సామాజిక దురాగతాలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం కలిగించడానికి కళే అత్యంత శక్తివంతమైన సాధనమని ఆయన గట్టిగా నమ్ముతారు.




మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) ఉపాధ్యక్షుడైన డాక్టర్ మాదాల రవి, వైద్య సేవలు, ఉచిత ఆరోగ్య శిబిరాల ద్వారా 'మా' సభ్యుల సంక్షేమానికి మద్దతునిస్తూనే ఉన్నారు. అంతేకాకుండా, చిత్ర పరిశ్రమ, నిరుపేద కార్మికుల కోసం ఉద్దేశించిన అన్ని సంక్షేమ పథకాలలో ఆయన చురుకుగా పాల్గొన్నారు.

నటుడిగా, చిత్రనిర్మాతగా సాధించిన విజయాలకు అతీతంగా, సామాజిక కార్యకర్తగా, ప్రజల వైద్యుడిగా, నటుడిగా ఆయన చేసిన అవిశ్రాంత కృషికి గాను ఆయన్ను ఎన్నో పురస్కారాలు లభించాయి. అలాంటి డా. మాదాల రవి గారు మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరుకుందాం.



Telugu Cinema Daily e-Paper


Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 29 జూలై 2026

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు

ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 /బుధవారం 29 జూలై 2026





# భారతీయ రాజా, ఎస్ జానకి, భాగ్యరాజా-ఘన నివాళి తో సంగీత సరిగమలు

## ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ అభినేత్రి శ్రీమతి ఇందిరా సారధ్యంలో







హిమాయత్ నగర్ లో ఉన్న ఎలైట్ ఆడిటోరియం లో 23.07.2026, నా మధ్యాహ్నం 12:00 నుండి రాత్రి కొనసాగిన సంగీత విభావలరీ కార్యక్రమం లో ఎస్ జానకి, భారతీయ రాజా, భాగ్య రాజా లను తమ స్వరానీ రాజనాలతో గాయని గాయకులు పాల్గొనడం జరిగినది, ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహిత్య వేత్త రచయిత విశేషకులు డాక్టర్ ఆలూరి విల్సన్ ప్రముఖ సామాజికవేత్త పివిపి ఆంజనీకుమారి చేతుల మీదుగా డైమండ్ బుక్ ఆఫ్ రికార్డ్ లోగో ఆవిష్కరణ జరిగినది, ఎస్ జానకి పాటలు భారతీయ రాజా, భాగ్య రాజా దర్శకత్వం వహించిన సినిమాలు లోని పాటలు నటించిన సినిమాలోని పాటలు ఈ కార్యక్రమంలో గాయని గాయకులు పాడటం విశేషము, ఈ కార్యక్రమంలో దరువు అంజన్న డాక్టర్ ఎ. నారాయణ స్వామి , "విజయ చిత్ర" అధినేత గుర్రపు విజయ్ కుమార్, ప్రముఖ గాయని ప్రసన్న చందోలు, "మా" ఈసి మెంబర్ ప్రముఖ నటుడు మాణిక్యరావు, వర్ధమాన నటుడు రమాకాంత్, జి ఎస్ ఆర్ ఫౌండర్, ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాస్ రావు, యువ తేజం ట్రస్ట్ చైర్పర్సన్ కరిముల్లా ప్రముఖ సామాజికవేత్త వడ్లపూడి వెంకట్రావు, మేము వందనం, పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో గాయని గాయకులు, రమణయ్య, వెంకటేశ్వరరావు, బ్రహ్మయ్య, రెడ్డయ్య, హరినాథ్, మహమ్మద్ ఖుష్ అలీ, రవి కిరణ్, బైరా శ్రీనివాస్, వినయ్ కుమార్ స్వాతి సరోజ, రాజ్యలక్ష్మి, అల్లరి అరుణ, శ్రీనివాస్, హరినాథ్, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రదర్శనతో నతో విద్యార్థిఅఫ్జల్ జాకి మొదలగువారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో గా యనీకాయకులకు, ప్రముఖ సాహిత్య వేత్త ల కు, సంఘ సేవకులకు ఎస్ జానకి, భారతీయ రాజా, భాగ్య రాజా పేరుతో జ్ఞాపకలను ఇవ్వడం జరిగినది,



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు

ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / బుధవారం 29 జూలై 2026





# పెద్దమ్మ దేవాలయంలో ప్రశాంత్ గౌడ్ ప్రత్యేక పూజలు

## హాజరైన సినీ, రాజకీయ ప్రముఖులు



ఆషాఢ మాస పర్వదినోత్సవాలను పురస్కరించుకుని సినీ నిర్మాత, ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ బుర్ర ప్రశాంత్ గౌడ్ జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులకు అమ్మవారి ప్రసాదం, అనంతరం మధ్యాహ్న విందును ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో సినీ రంగానికి చెందిన నిర్మాతలు జైహింద్ గౌడ్, వీస్ .విజయ్ వర్మ పాకలపాటి, మోహన్ గౌడ్, మాజీ దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, దర్శకులు వేణు ఊడుగుల, శ్రీనివాస్ మూర్తి, నటీనటులు దువ్వాసి మోహన్, అదిరే అభి, జబర్దస్త్ సుధాకర్, సౌమ్య, యాంకర్లు ఉదయశ్రీ, విదిత, గీతాంజలి పాల్గొన్నారు.

రాజకీయ రంగానికి చెందిన దాసోజు శ్రవణ్, మన్నె గోవర్ధన్ రెడ్డి, శంకర్ గౌడ్, పల్లె లక్ష్మణ్ రావ్ గౌడ్, చక్రవర్తి గౌడ్, రేరా ట్రిబ్యునల్ లీగల్ చైర్‌పర్సన్ వేణుల శ్రీకర్ గౌడ్, ఫిల్మ్ క్రిటిక్స్ ప్రభు, పర్వతనేని రాంబాబు తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమానికి శోభను చేకూర్చారు.

అలాగే నారీ సేన సంస్థ అధ్యక్షురాలు లతా చౌదరి బొట్ల నాయకత్వంలో 100 మందికి పైగా మహిళా సభ్యులతో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి.

ఈ సందర్భంగా విచ్చేసిన ప్రముఖులు ప్రశాంత్ గౌడ్ మరియు లతా చౌదరి బొట్లలను అభినందిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని కొనియాడారు.

